

నందిగామ పారిశ్రామిక వాడలో ఉన్న చెడ్ బట్టీలో దృశ్యం

## కార్మిక వాడకు వెళ్లితే కాటికే

### -విషం చిమ్ముతున్న లెడ్ బట్టీలు

**నందిగామ అక్టోబర్28,ప్రభాతవార్త :** కార్మిక వాడ అంటేనే దడ పుట్టిస్తుంది. ఉమ్మడి నందిగామ,కొత్తూరు మండల సరిహద్దులో పుట్టగొడుగులా వెలిసిన విష పూరిత లెడ్ భట్టిలతో చుట్టు పక్కల స్థానిక ప్రజలు అణుక్షణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకు తున్నారు. పగలు,రాత్రి అనే తేడా లేకుండా నిబంధనలను తుంగల్లో తొక్కి లాభార్జనే ధ్యేయంగా మూడు పువ్వులు ఆరు కాయలు సంపాదిస్తూ ప్రజల ఆరోగ్యాలను చిదిమేస్తున్న కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు అధికారులను ,పాలకులనను మొరపెట్టుకుంటున్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నేడు బిజెపి మున్సిపల్ ఆత్మీయ సమ్మేళనం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శులు గుండ్ల రామతీర్థ, బొక్క రవీందర్‌రెడ్డిలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ సన్నాహాంలో భాగంగా శివారెడ్డిగూడలోని బంధన్ ఫంక్షన్‌హాలులో ఉదయం 9 గంటలకు మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమాన్ అధ్యక్షతన జరిగే సమావేశానికి ముఖ్య అతిధిగా బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి విచ్చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ నాయకులు, పదాధికారులు, మోర్చల నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు మావేశానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

## బిజెపి బీసీ ముఖ్యమంత్రి ప్రకటనపై హర్షం

### -సబ్‌కాసాత్ సబ్‌కావికాస్ సబ్‌కా విశ్వాస్: ఎంపిపి



ఎంపీ లక్ష్మణ్‌కు మిఠాయి తినిపిస్తున్న ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి అధిష్టానం ప్రకటించడంతో ఆపార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సూర్యాపేట బహిరంగసభలో పాల్గొన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రసంగంలో తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన నేతను సీఎం చేయనున్నట్లు వెల్లడించడంతో ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి శనివారం బిజెపి నాయకులతో కలిసి హైదరాబాద్‌లో రాజ్యసభసభ్యులు-జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షులు డాక్టర్ కోవ లక్ష్మణ్, బిజెపి చేరికల కమిటీ చైర్మన్- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌లను కలిసి మిఠాయి తినిపించారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారి సంక్షేమాన్ని విస్మరించారని పేర్కొన్నారు. సబ్‌కాసాత్‌సబ్‌కా వికాస్ సబ్‌కా విశ్వాస్ బీజెపితోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. బీసీ వర్గాల అభ్యున్నతికి బిజెపి కేంద్ర నాయకత్వం కట్టుబడి ఉందని రాష్ట్రానికి బీసీ నేతను ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం చారిత్రాత్మకమని ఎంపిపి వైఎస్ఆర్ పేర్కొన్నారు.

# కెసిఆర్ ఇక ఫాంమ్‌హౌజ్‌కే పరిమితం

### - 10ఏళ్ల పాలనలో మింగిన లక్ష కోట్లను కక్కిస్తాం - టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

### - కాంగ్రెస్ బస్సు యాత్ర సూపర్ సక్సెస్..



**తాండూరు, పెద్దేముల్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, డిసెంబరు తరువాత సీఎం కేసీఆర్ ఫాంమ్‌హౌస్‌కే పరిమిత మవుతారని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్ల పాలనలో కేసీఆర్ మింగిన లక్ష కోట్లను కక్కిస్తామన్నారు. శనివారం తాండూరు నుండి ప్రారంభించిన కాంగ్రెస్ రెండో విడత బస్సు యాత్ర సూపర్ సక్సెస్‌గా కొనసాగింది. ఈ యాత్రలో ముఖ్య అతిథులుగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, డిసిసి అధ్యక్షులు రామ్మోహాన్‌రెడ్డి, తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డితో పాటు పార్టీ అధినేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండూరుకు వచ్చిన నేతలకు పట్టణంలో భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలం కార్యకర్తలు, ప్రజలే అని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి పదేళ్లవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు పర్చామని తెలిపారు. కేసీఆర్ కర్ణాటకకు వచ్చి ఐదు గ్యారెంటీ పథకాలు అమలు అవుతున్నాయోలేదో చూసుకోవాలని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గృహాజ్యోతీ పథకం కింద ఉచితంగా 200యూనిట్ల విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వార రూ.2500, పదికిలోల సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. రైతులకు ఎకరాకు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు, నిరుపేద కుటుంబాలకు ఇళ్ల నిర్మించుకునేందకు రూ.5లక్షల ఆర్థిక సమాయం, యువవికాసం పథకం ద్వార విద్యార్థులకు రూ.5లక్షలు అందజేస్తామని వివరించారు. తాండూరు లసెంబ్లీ అభ్యర్థి మనోహార్‌రెడ్డిని 25వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి 100కోట్ల రూపాయలకు అమ్ముడు పోయాడని ఆరోపించారు. ఇసుక మాఫియాతో, కబ్జాలతో డబ్బులు బాగా సంపాదించారని విమర్శించారు. మంత్రి మహేందర్‌రెడి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఒకరి జుట్టు ఒకరు పట్టుకొని ఇప్పుడు ఒక్కటై ఒకరు కాళ్ల మరోకరు పట్టుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రజల దీవెనలతో తాను అధిక మెజార్టీతో గెలుస్తానని నమ్మకం ఏర్పాడిందన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వలే కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లోకి వెళ్లేది లేదని తేల్చి చెప్పారు. నాతలనైనా నరుక్కుంటాను తప్పా పార్టీ మారేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, రాకేష్ మహారాజ్, ఉత్తంచంద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునితాసంపత్, పార్టీ నాయకులు, వివిద మండలాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అభిమానులు.

## ఎన్నికల విధులను అధికారులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### -ప్రచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగ పరిశీలించాలి

### -మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 28, ప్రభాతవార్త** ఎన్నికల విధులను అధికారులు నిష్పక్షపాతంగ నిర్వహించాలని, ప్రచార సరళిని, ఎన్నికల వ్యయాన్ని నిశితంగ పరిశీలించాలని అధికారులకు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికలకు సంబంధించి జిల్లా నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగ జిల్లా వ్యాప్తంగ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ప్రతి పనిని జాగ్రత్తగ, పకడ్బందీగ నిర్వహించాలని ఎలాంటి జాప్యం లేకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తమ విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. జిల్లాలో శిక్షణ, ఎన్నికల ప్రవర్తన,నియమావళి, జిల్లా గ్రీవెన్స్ కమిటీ, పోస్టల్ బ్యాలెట్,లా అండ్ ఆర్డర్, మీడియా మానిటరింగ్, స్వీప్ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కును కల్పిస్తూ పారదర్శకంగ నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్భంధీగ నిర్వహించాలని అన్నారు. నియోజకవర్గాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్స్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు, బంగారం, ఇతర ముఖ్యమైన ఆభరణాలు ఉచిత పంపిణీని అరికట్టేందుకు ఈ బృందాలు కట్టుదిట్టంగ విధులు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఎలక్ట్రానిక్,సోషల్ మీడియాలో ఎన్నికల ప్రకటనలు, జిల్లా మీడియా సర్టిఫికెషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికెషన్ చేయనున్నట్లు తెలిపారు. ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు, డిఏవిపి, డిఐపిఆర్ రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఎన్నికల కేంద్రాలలో పెండింగ్ పనులు ఉంటే వాటిని పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, పలువురు నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భారతిహోలికేరి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబార్, అక్టోబర్ 28 ప్రబాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అదికారుల కార్యాలయంలో వచ్చే నెల 3వ తేది నుంచి చేపట్టే నామినిషన్ల ప్రక్రియను పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అదికారి భారతి హోలికేరి రంగారెడ్డి జిల్లా రిటర్నింగ్ అదికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో అదికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నామినేషన్ స్వీకరించే రోజు నుంచి ప్రక్రియ ముగిసేవరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు సూచికను ఏర్పాటు చేసి ఇతరులను ఎవరిని ప్రవేశించకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిరి అనుమతించాలని సూచించారు. 11 గంటలకు ముందు, మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్లను స్వీకరించొద్దని, నామినేషన్ల స్క్రూటిని ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారని సమాచారం అభ్యర్థులకు తెలియజేయాలన్నా రు. ఎంకోర్ వెబ్ సైట్‌లో అభ్యర్థుల పూర్తి సమాచారంతో నామినేషన్లను పొందుపరచాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ దాఖలైనప్పటి నుండి అభ్యర్థుల వ్యయ సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అభ్యర్థుల వ్యయ వివరాలను కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అదికారులు, ఎన్నికల విభాగం అదికారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి..మహేశ్వరం నియోజకవర్గంను మరింత అబివృద్ధి చేస్తా

### -విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

### -గులాబీమయమైన మహేశ్వరం నియోజకవర్గం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఆశీర్వదించండి.. మహేశ్వరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పేర్కోన్నారు. శనివారం మహేశ్వరంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అంతకుముందు మహేశ్వరంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంను ప్రజాప్రతినిదులతో ఆమె ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ ప్రాంగణానికి భారీ ర్యాలీతో పోతర్ల బాబయ్య ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గానికి సేవ చేయడానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని అందరూ ఆశీర్వదించాలని తెలిపారు. సబితమ్మ వెనుకున్న బలగాన్ని చూసి మహేశ్వరం సీటు కోసం ప్రతిపక్ష పార్టీలు ఢిల్లీలో చర్చిస్తున్నారు అంటేనే మన కార్యకర్తల, నాయకుల బలం తెలుస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి కేసీఆర్ ప్రభుత్వం ద్వారా లబ్ధిచేకూరిందని, పార్టీలకతీతంగా సంక్షేమం కార్యక్రమాలు అందాయని పేర్కోన్నారు. 30 రోజులు నా కోసం పని చేయండి ఆ తర్వాత మీ కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తానని తెలిపారు. 119 నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేస్తున్నారని భావించి ఓటు వేయాలని ఇటీవలే ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని తెలిపారు. ఆ దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త ముందుకు సాగాలని మంత్రి సబితారెడ్డి పిలుపునిచ్చారు. రైతు భీమా లాగా 93లక్షల కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. మహిళలకు 3వేలు అందించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎకరాకు 10వేలు, 24 గంటల విద్యుత్,కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ పథకాలు,ఆసరా పెన్షన్లు ఇస్తుంటే రైతుబంధు ఆపమని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారని, రైతులకు వ్యతిరేకంగా వ్యవహారిస్తున్నారని వివరించారు. రైతులకు 3 గంటల విద్యుత్ చాలని మరొక నేత పేర్కొన్నారన్నారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేసీఆర్ వస్తేనే మన ప్రాంతంలో మెట్రో పరుగులు పెడుతుందని,మెడికల్ కళాశాల వస్తుందని,మరో హైటెక్ సిటిగా మన ప్రాంతం మారబోతుందన్నారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి మాట్లాడుతూ...మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. భూత్‌స్థాయి నుండి పార్టీ బలంగా ఉందని ఇంటింటి ప్రచారంతో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకెళ్లాలని కోరారు. మంత్రి సబితమ్మను ఎదుర్కొనే నాయకులే ప్రతి పక్షాలకు దొరకటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కౌశిక్‌రెడ్డి, ప్రజాప్రతినిదులు,కార్యకర్తలు, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## పోలీసుల పనితీరుపై మాజీ మంత్రి ఫైర్

**పెద్దేముల్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** తాండూరులో పోలీసుల పనితీరుపై మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ఫైర్ అయ్యారు. తాండూరులో ఓ ఎమ్మెల్యేకు పోలీసులు కల్పిస్తున్న సెక్యూరిటీ ఒక కర్ణాటక ఉప ముఖ్యమంత్రి వస్తే ఒక్క పోలీసు కూడా కనిపించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తాండూరులో నిర్వహించిన బస్సుయాత్రో పాల్గొన్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యేకు డజన్ల కొద్ది పోలీసులు బందో బస్తు నిర్వహిస్తున్నారని కానీ ఇంత పెద్ద కార్యక్రమంలో ఓ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వంటి అధిరతులు వస్తే ఒక్క పోలీసు కూడా కలిపించడం లేదని మండిపడ్డారు. ఒక్క సారీ పోలీసు అధికారులు ఆలోచించాలని.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేఅని అప్పుడు కూడా మీరు ఇదే పనిచేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మరోవైపు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో గెలిచి నమ్ముకున్న నాయకులను ఆగం చేసి బీఆర్ఎస్‌లోకి వెళ్లిపోయారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి 50వేల మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### మాతృ సంస్థలోకి నారాయణరావు

మాజీ ఎమ్మెల్యే నారాయణరావు తిరిగి మాతృపార్టీలోకి చేరారు. శనివారం తాండూరులో జరిగిన కాంగ్రెస్ బస్సుయాత్రలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంతర్‌రెడ్డి స్వయంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## జైలుకు వెళ్లి వచ్చినా మారని బుద్ధి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** గతంలో పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి జైలుకి పంపారు. 8 రోజుల క్రితం విడుదలయ్యాడు. అయిన బుద్ధి మారకుండ జల్సాలకు అలవాటు పడి తాళం ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దొంగతానాలకు ప్పాదుతున్న నేరస్తుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేసారు. ఎస్ఐ మైబిల్లి తెలిపిన వివరాలు మేరకు.. ఉప్పరిగూడ గేట్ సమీపంలో తమ సిబ్బందితో కలిసి వాహనాలు చెక్ చేస్తుండగా వాహనానికి సంబంధించిన పేపర్లు చూపించకుండ పారిపోతుడటంతో అనుమానం వచ్చి అతన్ని అదుపులోకి తీసుకొని విచారంచారు. బళ్ళారి అజయ్ (24) నాగర్‌కర్నూల్ జిల్లా,అచ్చంపేట్ మండలం,ఉట్లకోనేరు గ్రామానికి చెందిన వ్యక్తి. టెంట్ హౌజ్‌లో లేబర్ పని చేస్తూ వచ్చిన అధాయం సరిపోక జల్సాలకు అలవాటు పడి గతంలో లింగాల,పెద్ద కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతానాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు. ఇటీవల మళ్లీ బడంగ్‌పేట్‌లో కిరాయికి ఉంటూ మీర్పేట్, పహడిషరీఫ్, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి మీర్పెట్ పోలీసులకు చిక్కాడు. చర్లపల్లి జైలులో శిక్ష అనుభవించి 8 రోజుల క్రితం విడుదలయ్యాడు. అయినా బద్ధి మారకుండ మళ్లీ దొంగతనాలకు పాల్పడుతుండటంతో శనివారం ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేసి ఎపి 29 బిడబ్ల్యూ 0116 నెంబరు గల ద్వీచక్ర వాహనం,రూ,3వేల నగదును స్వాధీనం చేసుకొని నిందితున్ని చర్లపల్లి జైలుకు పంపినట్లు తెలినారు .క్రైం కానిస్టేబుల్ నగేష్,చంద్ర శేఖర్, సిసికెమరా కోటేశ్వరావు, మహిళా కానిస్టేబుల్ శ్రీలతలు ఉన్నారు.

## మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ చేరికలు

**శామీర్‌పేట, అక్టోబరు 28, ప్రభాతవార్త** తుర్కపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పలువురు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు మంత్రి మల్లారెడ్డి క్యాంపు ఆఫీస్‌కు వెళ్లి ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మల్లారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బిజెపి నాయకులు వరప్రసాద్‌రెడ్డి, రవుఫ్, ప్రసాద్, మధుసూదన్, మరి కొందరు బిఆర్ఎస్‌లో చేరినట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్‌ఎంపిపి సుజాతతిరుపతిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సమక్షంలో తుర్కపల్లికి చెందిన బిజెపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరిన దృశ్యం

# మండలంలో ఇరుపార్టీల ప్రచార హోరు

### -గ్యారంటి పథకాలతో కాంగ్రెస్

### -అభివృద్ధి సంక్షేమ పథకాల పేరుతో బీఆర్ఎస్

### -అసంతృప్తులను లాక్కోవడంలో కాంగ్రెస్,బుజ్జగింపులో బీఆర్ఎస్ బిజీ

**బంట్వారం,అక్టోబరు 28, ప్రభాతవార్త :** తతతప్రస్తుతం కొనసాగుతున్న సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో ఇరు పార్టీల వారు తమ ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ఆరు గ్యారంటీల పథకాలతో కాంగ్రెస్ దూసుకుపోతుండగా, బీఆర్ఎస్ మాత్రం ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజ ల్లోకి వెళ్తుంది. అయితే ఇప్పటికే ప్రజల్లో టిఆర్ఎస్ పట్ల అసంతృప్తి నెలకొంది ఇదే కాక బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న అసంతృప్తి వల్ల కొంతమంది పార్టీని వీడారు. దీంతో బీఆర్ఎస్ అసంతృప్తులను బుజ్జగించే పనిలో పడింది. అయితే గత రెండు పర్యాయాలుగా సాధారణ ఎన్నికల్లో ఓటమిని చవి చూసిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ గెలుపు కొరకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఈసారి ఎలాగైనా గెలవాలని సాయశక్తుల కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తుండటంతో వీరికి మరింత బలాన్ని ఇస్తుంది. ఈ సాధారణ ఎన్నికల్లో తన ప్రత్యర్థి పై ఉన్న వ్యతిరేకతను ఆసరా చేసుకొని గెలవాలని తాపత్రయం పడుతున్నారు. ఇప్పటికే మండలంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై ఉన్న వ్యతిరేకత వల్ల పార్టీ రెండుగా చీలింది. అంతేకాక మండలంలోని పలువురు సర్పంచులు మాజీ, తాజా జెడ్పిటిసి, ఎంపిటిసిలు ఇప్పటికే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి మారారు. దీని ప్రభావం మండలంలో తీవ్రంగానే చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మరి కొంతమంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌లో కలిసేందుకు పావులు కదు పుతున్నట్లు తెలుస్తుంది. ఇందులో ప్రధానంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్టు మండ లంలో చర్చ కొనసాగుతుంది. రెండు మూడు రోజుల్లో అధికారికంగానే తన అన ఎచరగణంతో కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమైనట్లు కార్యకర్తలు చర్చించు కుంటున్నారు. బీఆర్ఎస్‌లో వర్గ పోరు ఎక్కువ కావడంతో కార్యకర్తలంతా గందరగోళంగా మారారు. ఓ వర్గం ఆనంద్ గెలుపు కొరకు తీవ్రంగా కృషి చేస్తుండగా, మరో వర్గం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అయితే కొంతమంది తమ వరకు వచ్చినప్పుడు చూద్దాంలే అంటూ దాటవేస్తున్నారు. అయితే రెండవసారి ఎలాగైనా గెలవాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ఆనంద్ తీవ్రంగా ప్రచారంలో దూసుకుపోతున్నాడు. కాగా మండలంలో ఆనంద్ పట్ల ప్రజల్లో అసంతృప్తి ఉన్న నేపథ్యంలో ఎలాగైనా వారిని దారిలోకి తెచ్చు కునేందుకు చేవెళ్ళ ఎంపి రంజిత్‌రెడ్డి బరిలోకి దిగారు. అందులో భాగంగా ఇప్పటికే మండలంలో స్వతహాగా పర్యటించి అలకబూనిన నేతలను ఉజ్జగిం చే పనిలో పడ్డారు. అదే విధంగా పార్టీ మారిన కార్యకర్తలను తన వైపు లాక్కునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న ఇట్లు కార్యకర్తలే చెప్పు కుంటున్నారు. పార్టీ మారే కార్యకర్తలకు ఎంతటి తాయిలాలైన సైతం ముట్ట చెప్పేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఇరు పార్టీ లకు మండలంలో గట్టి గానే పోరాడాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎవరికి వారే గెలుపు మాదే అనే ధీమతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్ కుమార్ తరపున తన కూతురు సైతం ప్రచారంలో దూసుకు పోతుంది. గ్రామాలల్లో మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అన్యాన్యకు ప్రచారంలో ప్రజలు మంచి ఆదరణ చూపిస్తున్నారు. ఈమె ప్రచారంతో అయ్యో...పాపం అంటూ ప్రజలు జాలి చూపిస్తున్నారు. దీనికి తోడు కాంగ్రె స్ తీసుకొచ్చిన ఆరు గ్యారంటీ పథకాల ప్రభావం ఎంతో ఆదరణ చూపి స్తుంది. కాగా ఇటు బీఆర్ఎస్‌లో పెద్దలు తమ పలుకుబడి కొనసాగిస్తు, అన్ని రకాల ఎత్తుల ు వేస్తున్నారు. వీటిని గ్రహిస్తున్న పలువురు మండల ప్రజలు గెలుపు ఎవరిని వరిస్తుందోనని చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా బీఆర్ ఎస్ వీడిన నాయకులు కార్యకర్తల బలం కాంగ్రెస్‌కు మరింత గెలుపు అవకా శాలన ు ఇచ్చినట్టు అయింది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ మాత్రం తన ప్రచారాన్ని కొనసాగిస్తూ అలకబూనిన నాయకులను బుజ్జగిస్తూ సాగుతున్నారు. చివరిగా గెలుపు ఎవరిని వరిస్తుందో నెల రోజులు వేచి చూడాల్సిందే,

## భావన కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి పరామర్శ



మెరుగు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మెరుగు భావన కుటుంబాన్ని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పరామర్శించారు. కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్ అన్న రాజేశ్‌గౌడ్ కూతురు భావన అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, మాజీ ఎంపిటీసీ మేకల నర్సింగ్‌రావు, బీసీ సెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్, మెరుగు సురేశ్‌గౌడ్ ఉన్నారు.

## రాజీనామా చేసిన నాయకులకు బీఆర్‌ఎస్‌కు సంబంధం లేదు

### -ప్రాధాన్యత ఇస్తే పార్టీని పట్టించుకోలేదు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** పార్టీలో ప్రాధాన్యత ఇవ్వలేదని మాజీ వార్డుసభ్యులు మీసాల సుధాకర్‌తో పాటు కొందరు బీఆర్‌ఎస్‌పార్టీకి రాజీనామా చేయడంలో వాస్తవం లేదని మున్సిపల్ బీఆర్‌ఎస్‌పార్టీ బిసి సెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్, ఉపాధ్యక్షులు బబ్బూరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కానుగంటి నాగేశ్, మహిళా నాయకురాళ్లు తబ్బస్సుమ్ బేగం, సగ్గు కమలమ్మలు పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో శనివారం వారు మాట్లాడుతూ మున్సిపల్ 17వ వార్డులో జనరల్ స్థానంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి అవకాశం ఇవ్వగా మీసాల సుధాకర్‌రావు కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయారని తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉన్నారని, పార్టీ సమావేశాలకు రాకపోవడం, ఆయన పార్టీని పట్టించుకోలేదని పేర్కొన్నారు. పార్టీలో గుర్తింపు లేదని తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని వారు హితవు పలికారు. పార్టీలో ఉండకుండా దూరంగా ఉంటున్న నాయకులు రాజీనామాలు చేస్తే బీఆర్‌ఎస్‌పార్టీతో ఏలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.

## రేపు ఎస్‌జీఎఫ్ షటిల్‌బ్యాడ్‌మింటన్ పోటీలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఎస్‌జిఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి షటల్ బ్యాడ్‌మింటన్ ఎంపికలు ఈనెల 30న నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.వినోద్‌కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాలకు సంబంధించి సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో అండర్-14, అండర్-17 బాల, బాలికల షటిల్ బ్యాడ్‌మింటన్ పోటీలు జరుగుతాయని తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి 8:30 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని 9 గంటలకు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయని తెలిపారు. క్రీడాకారులు అర్హత ఫారం పోటోతో, బోనాఫైడ్, ఆధార్‌కార్డు, గత సంవత్సరం రిపోర్ట్‌కార్డులు ప్రిన్సిపాళ్ల సంతకాలు, స్టాంపులతో ఉన్నవి అందజేయాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు బ్యాడ్‌మింటన్ కోచ్ కిషోర్ సెల్: 98660 95912 కు సంప్రదించాలని వినోద్‌కుమార్ తెలిపారు.

## టిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**కౌడిపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త** అధికార పార్టీకి చెందిన పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్‌తో పాటు ఉపసర్పంచ్, ఇతర టిఆర్‌ఎస్ నాయకుల శనివారం చిలుముల సుహాసినిరెడ్డి ఆధ్వర్యంలో కౌడిపల్లిలోని తన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌడిపల్లి టిఆర్‌ఎస్ మండల యూత్ వైస్ ప్రెసిండెంట్ కౌడిపల్లి గోపాల్, బుజరంపేట గ్రామానికి చెందిన టిఆర్‌ఎస్ పార్టీ ఉపసర్పంచ్ తొగరి సాయిలు, టిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఆకుల మధు, లక్ష్మయ్య, కుమ్మరి విట్టల్, బక్క అనిల్ చింతల శ్రీకాంత్, వడ్లనాని ముక్క ప్రభాకర్, గణేష్‌తో పాటు ఆయా గ్రామాల టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. చిలుముల సుహాసినిరెడ్డి భర్త స్వర్గీయ కిషన్‌రెడ్డి సిపిఐ నుంచి ఎంతో కష్టపడి టిఆర్‌ఎస్‌లోకి వచ్చిన తమను పార్టీ అగౌర పరచడంతో అధికార పార్టీకి తన కొడుకు చిలిపి చెడ్ జడ్పీటీసీగా మూడున్నర సంవత్సరాలు చేసినప్పటికీ అగౌరపరచడంలో శేషసాయిరెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరమన్నారు. ఈ సారి ఎన్నికల్లో మా సత్తా ఏంటో అధికార పార్టీకి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రం కృష్ణగౌడ్, వెంకట్రావుపేట్ ఎంపిటిసి పాషా, కాంగ్రెస్‌నాయకులు రమేష్, అయా గ్రామాల కాంగ్రెస్ నాయకుల ఉన్నారు.

## కాంగ్రెస్ గూటికి మాజీ మండల అధ్యక్షులు

**అల్లాదుర్గం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుభాష్‌రావు దేశ్‌పాండే తన అనుచరులతో (బిఆర్‌ఎస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు) కలిసి శనివారం కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన సుభాష్‌రావు దేశ్‌పాండేను మాజీ ఉప ముఖ్యమంత్రి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా సుభాష్‌రావు దేశ్‌పాండే మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహాను భారీ మెజార్టీతో శాసన సభ మెట్లు ఎక్కేలా చేస్తామన్నారు.

## నారాయణఖేడ్‌లో బిఆర్‌ఎస్ గెలుపు ఖాయం

### బిఆర్‌ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో, నారాయఖేడ్ నియోజకవర్గంలో మూడవ మారు బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని నారాయణఖేడ్ బిఆర్‌ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కోబతాండ, విఠల్‌నాయక్ తండా, మేఘ తండా, శ్యామ తండా, శాంతినగర్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నిక ప్రచారంలో భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గిరిజన తండాలను నూతన పంచాయితీలుగా ఏర్పాటు చేసిన ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షులు మేత్రి పండరి, ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, నాయకులు అంజిరెడ్డి, సద్దాం రఫీక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన అశోక్‌ను కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై పోరాడు తామని, పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మనాభ స్వామి గుట్ట వద్ద పూజలు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ అచల బోధానంద సద్గురు యోగీశ్వర భూమినాథం మహరాజ్ 10వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నాడు చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని అనంత పద్మనాభ స్వామి గుట్ట వద్ద శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. భూమినాథం మహరాజ్ చిత్రపటాన్ని పద్మనాభ స్వామి గుట్ట చుట్టూ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజరాజేశ్వరి అమ్మవారికి బోనాలను సమర్పించారు. అనంతరం వేద పండితులు యజ్ఞం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని మొక్కులు చెల్లించుకున్నారు.

### వినియోగదారులకు అందుబాటులో ఉండేలా చర్యలు

శామిర్‌పేట అక్టోబర్28, ప్రభాతవార్త : అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, తన వార్షిక క్యాంపెయిన్-ఫెస్టివ్ ట్రీట్స్‌ను కార్డులు మరియు ఈజీ ఈఎంఐతో సూపర్ ఫాస్ట్ బ్యాంకింగ్ సేవలు 10వేలకు పైగా ఆఫర్లతో ప్రారంభిస్తున్నామని ప్రకటించింది. నాలుగు విజయవంతమైన క్యాంపెయిన్ల అనంతరం ఈ ఏడాది ఈ పండగకు వేసి ఉండే పని లేదు. అనే నినాదంతో వినియోగదారుల ముందుకు వస్తోంది. తక్షణ సేవలను అందించడంతో పాటు, ఈ పండగ సీజన్‌లో షాపింగ్ చేయడం ఆనందాయకంగా మరియు వినియోగదారులందరికి అందుబాటులో ఉండేలా చేసేందుకు బ్యాంక్ ఖాతాలు, రుణాలు, కార్డులు, ఈజీ ఈఎంఐ, వినియోగదారుల రుణాలు, కార్డ్‌లెస్ ఈజీ ఈఎంఐ ఇతర ఉత్పత్తులలో అనేక ఆఫర్‌లను అందిస్తోంది.



# డెంగీ.. డేంజర్ బెల్స్

- జిల్లాలో విజృంభిస్తున్న విష జ్వరాలు
- రంగారెడ్డి జిల్లాలో 400లకు పైగా డెంగీ కేసులు
- పడకేసిన పారిశుధ్యం
- దోమల సైర్వవిహారం..పత్తాలేని ఫాగింగ్
- అవగాహన కార్యక్రమాలు నిర్వహించని ఆరోగ్య శాఖ

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో డెంగీ డేంజర్ బెల్స్ మోగిస్తుంది.ఏ ఇంట్లో చూసిన విష జ్వర పీడితులే, దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్నవారే కనిపిస్తున్నారు. ఎక్కడ చూసిన చెత్తా చెదారం, మురికి నీటితో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయ్యారయ్యింది. ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు. జిల్లాలోని గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, జిహెచ్ఎంసిల పరిధిలో విష జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. రంగారెడ్డి జిల్లాలో ఈ సీజన్ ప్రారంభమైనప్పటినుంచి 400లకు పైగా డెంగీ కేసులు నమోదయినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పెర్కొన్నారు.ఇది ఆధికార లెక్కలు మాత్రమే.మరి ప్రైవేటు అస్పత్రులు, ఆర్ఎంపీల వద్ద చికిత్స పొందుతున్న వారి సంఖ్య దీనికి నాలుగైదింతలు ఉంటుంది.

### పడకేసిన పారిశుధ్యం...

అధికారుల నిర్లక్ష్యంతో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడ చూసిన చెత్తాచెదారం, మురికి నీటి గుంటలతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమల్లో ఏడిస్ ఈజిప్ట్ దోమలు కుట్టడం వల్ల డెంగీ సోకుతుంది. మురుగునీటి గుంతలు దోమల సంతతిని పెంచుకోవడానికి అనుకూలంగా ఉంటుంది.ప్రజలు తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటూ పరిసర ప్రాంతాలనూ పరిశుభ్రంగా ఉంచుకొని దోమలను అరికట్టడానికి తరచూ రసాయన ద్రవాలను పిచుకారి చేయాలి. రాత్రి సమయాల్లో ఫాగింగ్ చేసుకోవాలి. కాగా పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వాహణ లోపం తోనే డెంగీ దోమలు వృద్ధి చెందుతున్నాయని ఆరోపణలున్నాయి.

### దోమల స్వైరవిహారం..పత్తాలేని ఫాగింగ్...

యాంటీ లార్వల్ ఆపరేషన్, ఫాగింగ్ దోమల నివారనలో ఈ రెండూ కీలకం. డెంగీ, విష జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు తరచూ ఫాగింగ్ చేయాల్సి ఉంటుంది. మురికి కాల్వలను, గుంటల్లో మురికి నీరు నిలవకుండ శుభ్రం చేయాలి. మురికి ఉన్న చోట బ్లీచింగ్ ఫౌండర్‌ను చల్లాలి కాని అధికారులకు ఇవేమి పట్టకుండ నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. గ్రామల్లో, మున్సిపాలిటీల్లో కార్మికులు ఎమి చేస్తున్నారో చూడకుండ ఆఫిసుల్లో కూర్చొని సమయానికి వస్తున్నామ సమయానికి పోతున్నామ అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అసలు కొన్ని గ్రామల్లో, మున్సిపాలిటీల్లో ఉన్న అధికారులకు ఏ కాలని ఎక్కడ ఉందో, ఏ కాలనీలో సమస్యలు ఉన్నాయో కనీసం తెలువదు. ఫీల్డ్ మీద కనిపించిన దాఖలాలు ఉండవు.ప్రధానంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీతో పాటు, ముండలంలోని పలు గ్రామాల్లో ఈ తీరు కొనసాగుతుంది. అధికారుల నిర్లక్ష్యంతో పారిశుధ్యం సరిగ్గ నిర్వహించకుండ ప్రజల ప్రాణాలు గాలికి వదిలేస్తున్నారు.కనిసం నెలకు రెండు సార్లుకూడ ఫాగింగ్ చేయడంలేదు.ఇక ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఏడాదికి ఒకసారి ఫాగింగ్ చేస్తు రెగ్యూలర్‌గా చేస్తున్నామని ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారు.పై అధికారులకు ఫిర్యాదు చేస్తే చేసారుగా ఆ అధికారే వచ్చి మీ సమస్యను పరిష్కరిస్తారని చెపుతూ నిర్లక్ష్యంగా సమాదానం ఇస్తూ కాలం గడుపుతున్నారు.

### అవగాహన కార్యక్రమాలను నిర్వహించని ఆరోగ్య శాఖ..

దోమల నివారణకు అటు ఆరోగ్య శాఖ ఇటు గ్రామపంచాయితీ, మున్సిపాలిటీ అధికారులు దృష్టి సారించడంలేదనే అరోపణలున్నాయి.డెంగీ కేసు నమోదైతే ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో పలు రసాయనాలు పిచుకారి చేసి డెంగీ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.ఇంట్లో వాళ్లతో పాటు ఇంటి చుట్టుపక్కల ఇండ్లల్లో సాంపిల్ సేకరించి వైద్య పరిక్షలు నిర్వహించాలి.అదేవిదంగా విషజ్వరాలపై అవగాహన కల్పించాలి.కాని ఈ ప్రక్రియ అంత సంబంధిత శాఖ అధికారులు తుతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు.గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో పనిచేసే శానిటేషన్ అధికారులకే కనిసం అవగాహన ఉండదూ. విషజ్వరాలు ప్రబలుతున్న ప్రాంతాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ఆయా ప్రంతాల్లో కారపత్రాలు, మైకులు, ప్లెక్సిలు, ర్యాలీల ద్వార ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉన్నా...ఆ ఊసే లేదు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిజనల్ వ్యాదులపై ప్రచారం, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలుకు లక్షల్లో నిధులు కేటాయిస్తుం ది. కాని సంబంధిత అధికారులు ఎక్కడ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, దోమల నివారణకు ఏలాంటి చర్యలు తీసుకున్నారనేది వారికే తెలియాలి. ఇప్పటికైన సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికారులు తక్షణమే చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

# మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

- -మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి
- -అధికార అండతో భూములు లాక్కొవడం
- -జెండా మోసిన కార్యకర్తలకే టిక్కెట్లు అమ్ముకున్న ఘనత నీది
- -అవినీతి పాలనను అంతమొందించడానికి మేడ్చల్ ప్రజలు ఎన్నికల్లో బుద్ది చెప్పడం ఖాయం



అన్నోజిగూడ ఎస్‌బీఆర్ గార్డెన్‌లో జరిగిన పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాల్టీ, మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి,

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** తన హయంలో చేపట్టిన అభివృద్ధే తప్పితే నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి ఎమైనా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి అన్నారు. రాజకీయాన్ని వ్యాపారం చేసి అక్రమంగా భూములు లాక్కొవడం, జెండా మోసిన కార్యకర్తల వద్దనే డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇచ్చిన ఘనుడు మంత్రి మల్లారెడ్డియని అన్నారు. మల్లారెడ్డి మాటలకు నమ్మి ఓట్లువేసి గెలిపిస్తే మేడ్చల్ నియోజకవర్గాన్ని అమ్మకానికి పెడుతాడని కాంగ్రెస్ నాయకులు మంత్రి మల్లారెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎస్‌బీఆర్ గార్డెన్‌లో శనివారం ఘట్‌కేసర్ మండలంతో పాటు జంట మున్సిపాల్టిలు పోచారం, ఘట్‌కేసర్‌ల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా ఎఐసీసీ అధ్యక్షురాలుగా ఉన్న సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను కాదని బీఆర్ఎస్‌ను గెలిపిస్తే గత పది యేండ్లుగా అభివృద్ధి పేరిట దోచుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ మంత్రి మల్లారెడ్డి చేస్తున్న అవినీతిని చూసి సహించలేక ప్రజల ఆకాంక్షాల మేరకు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. మంత్రి గారి అవినీతి బండారం బయట పెట్టాలంటే ఎన్నో విషయాలున్నాయని అన్నారు. విజ్ఞత లేకుండా వ్యక్తిగతంగా విమర్శలు చేయడం మంత్రికి తగదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అవినీతి మల్లారెడ్డిని ఓడించడమే ధ్యేయంగా తన వంతు సేవలు అందించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ తనకు ఓటువేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మేనిఫేస్టోలో వెల్లడించిన ఆరు పథకాలను అమలు చేస్తామని అన్నారు. 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా, ఆసరా పింఛన్ల పెంపు, ప్రతి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 2500 రూపాయల నగదు బదిలీ, కౌలు రైతులకు నగదు పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తామని అన్నారు. పార్టీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు కూడగట్టాలని కోరారు.

### ఎన్నికల నియమావళి అధికార నాయకులకు వర్తించదా

ఎన్నికల షెడూల్టు తర్వాత మంత్రి మల్లారెడ్డి తన స్వంత నిధులంటూ అక్కడక్కడ బోర్లు తవ్వించడం, రోడ్లు వేయడం, గుడులకు షెడ్లు వేయడం వంటివి చేస్తుంటే ఎన్నికల అధికారులు ఎమి చేస్తున్నారని అధికారులను మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. అభివృద్ధి పేరిట ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడుతున్న మంత్రిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. అధికారం ఒకరి సొత్తు కాదని వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ది చెపుతారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, రాపోలు రాములు తదితరులు మంత్రి మల్లారెడ్డి అవినీతిపై ధ్వజమెత్తారు. బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్, వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, పోచారం మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కట్టా జనార్ధన్ రెడ్డి, కందుల కుమార్ ముదిరాజ్, నర్రీ శ్రీశైలం, ఏర్ర మాధవి, కవాడీ మాధవారెడ్డి, మేడబోయిన జంగయ్య ముదిరాజ్, వామన్ రెడ్డి, గోపు బాలయ్య, కొంతం శంకర్ రెడ్డి, చిన్న నర్సింహులు గౌడ్, మేడబోయని వెంకటేశ్ ముదిరాజ్, ఏర్ర రాజు, భోజిరెడ్డి, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాల్టీ, ఘట్‌కేసర్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘట్‌కేసర్‌లో ఘనంగా దుర్గామాత ఊరేగింపు



ఘట్‌కేసర్ గురుకుల్‌లో దుర్గామాత శోభాయాత్రను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో దుర్గామాత ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. దసరా సందర్భంగా గురుకుల్ మైదానంలో శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి, మున్సిపల్ కార్యాలయం వద్ద జైభవాని యూత్‌ల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరిపారు. శుక్రవారం రాత్రి దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహించి బాలాజీనగర్ చిన్నచెరువు, కొండాపూర్ మంగళోని కుంట చెరువులో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహకులు మంత్రితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులను శాలువాలతో సన్మానించారు. బ్యాండ్‌మేళాలు, కళాకారులు, యువకుల నృత్యాలు, టాపాసుల శబ్దాల మధ్య అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మాజీ సర్పంచ్ కనపాల రాజేశ్, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, నాయకులు బొక్క విష్ణువర్దన్‌రెడ్డి, సార మురళీగౌడ్, నిర్వహకులు భవానీశంకర్, శివప్రదీప్‌రెడ్డి, విక్రాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## పోరాటయోధుడు కొమురం భీంకు నివాళులు



శామీర్‌పేటలో పోరాటయోధుడు కొమురం భీంకు వర్ధంతి సందర్భంగ నివాళులు అర్పించిన నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్, నర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు

**శామీర్‌పేట, అక్టోబరు 28, ప్రభాతవార్త** పోరాటయోధుడు కొమురం భీం వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. శనివారం శామీర్‌పేటలో కొమురం భీం వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘనంగ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం, భూమి, భుక్తి కోసం పోరాటాలు చేసిన మహాయోధుడు కొమరం భీం అని అన్నారు. ఆయన చేసిన పోరాటలు భూపోరాటాలకు నాంది పలికినట్లు తెలిపారు. కొమురం భీం ఆశయాలను అందరం గౌరవించాల్సిన అవసరం ఉందని ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. కొముంర భీం గొప్ప పోరాట యోధుడు అని ఆయన ఆశయ సాదనకు కృషి చేద్దామని ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉపాధ్యాయులు, బిఆర్‌ఎస్ నాయకులు పట్నం నర్సింహ్మారెడ్డి, ఎండి నిసార్ అహ్మద్‌ఖాన్, సాఖిద్, చాణక్య, కౌశిక్, విశాల్, భరత్, పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కమిటీ అధ్యక్షుడిగా ఎండి షఫీవుద్దీన్ రెండవ సారి నియామకం

**శామీర్‌పేట, అక్టోబరు 28, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ షఫీవుద్దీన్ (శామీర్‌పేట) రెండవ సారి నియమితులయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ విభాగం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ షఫీవుద్దీన్ రెండవ సారి నియమితులై రాష్ట్ర సేవాదళ్ కమిటీ అధ్యక్షులు జితేందర్, ఆ కమిటీ సేవాదళ్ రాష్ట్ర ఇన్‌చార్జి సంగ్రామ్ తాబేదేల చేతుల మీదుగా నియామకపత్రాన్ని షఫీవుద్దీన్ అందుకున్నారు. ఈ సందర్భంగ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఎండి షఫీవుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండవ సారి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు జితేందర్‌కు, రాష్ట్ర ఇన్‌చార్జి సంగ్రామ్ తాబేదేకు, రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డికి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర జంగయ్యయాదవ్‌కు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి, సేవాదళ్ కమిటీల పటిష్టతకు అందరి సహకారంతో కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఎండి షఫీవుద్దీన్ తెలిపారు.



.శామీర్‌పేటకు చెందిన మహమ్మద్ షఫీవుద్దీన్ రెండవ సారి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా నియమితులై రాష్ట్ర అధ్యక్షులు జితేందర్, రాష్ట్ర ఇన్‌చార్జి సంగ్రామ్ తాబేదేల చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్న దృశ్యం

## కొండన్నగూడలో బీఆర్‌ఎస్ అభ్యర్థి జోరుగా ప్రచారం



ఎమ్మెల్యే సమాక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు.

**షాద్‌నగర్, అక్టోంబర్ 28, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కొండన్నగూడ గ్రామంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శనివారం తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గడప గడపను తట్టుతూ బీఆర్‌ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధిని వివరించారు. అదేవిధంగా రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధిని చేసే బీఆర్‌ఎస్ పార్టీని మరో మారు గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తన ప్రచారంలో భాగంగా చాలా చోట్ల ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నారు. అదే సమయంలో చాలా మంది అంజయ్యకు తమ మద్దతు తెలుపుతూ ఎల్లప్పుడూ నీ వెంటే ఉంటామంటూ ప్రజలు ఆయకు హామీలు ఇస్తున్నారు. అంజయ్యయాదవ్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలే ఆయనకు వివరిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రజల అదరభిమానానికి ముగ్దుడై పోతున్నాడు. వెళ్లిన ప్రతి గ్రామంలో ఘన స్వాగతంతో హారతులు పలుకుతున్నారు. అనంతరం కొండన్నగూడ సర్పంచి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో 35 మంది ఇతర పార్టీల నాయకులు చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో గ్రామ డీప్యూటీ సర్పంచి అంజయ్య, సీనియర్ నాయకులు జాకీర్, హనుమంత్‌యాదవ్, సత్యనారాయణగౌడ్, వార్డు సభ్యులు శంకరమ్మ, పాత్యనాయక్, రామకృష్ణ, ఎం.డి. ఉసేన్, సురేష్, మంగలి ముత్యయ్యా, అనంతయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు బీసీ సీఎం ప్రకటించే దమ్ముందా..?

### -బీసీలకు రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం: రాజుగౌడ్



ఘట్‌కేసర్‌లోని బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బసవ రాజుగౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి బీసీలనే ముఖ్యమంత్రి చేస్తామని సూర్యాపేట జనగర్జనసభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించడం చారిత్రాత్మకమని బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బసవ రాజుగౌడ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని బిజెపి కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీ కులాల ఓట్లతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌పార్టీలు అధికారం చేపట్టి బీసీల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. బీసీ సంఘాలు రాజ్యాధికారం కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నాయని ఇంతవరకు ఏరాజకీయపార్టీ కూడా బీసీలను ముఖ్యమంత్రి చేస్తామని వాగ్దానం చేయలేదన్నారు. బిజెపి అధిష్టానం తెలంగాణకు బీసీ సీఎంను చేస్తామని ప్రకటించడం బీసీ వర్గాలు హర్షించ్చదగ్గ విషయం అని కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌పార్టీలకు బీసీ సీఎంను ప్రకటించే దమ్ములేదన్నారు. రాష్ట్రంలో బీసీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల బీసీ కులాలు ఐక్యంగా ఉండి ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణకు బీసీ సీఎం ప్రకటించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌పార్టీలను ఓటర్లు నమ్మకూడదని బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న బిజెపికి మద్దతు ఇవ్వాలని బసవ రాజుగౌడ్ పిలుపు నిచ్చారు.

## ముక్తాపూర్‌లో ఘనంగా వాల్మీకి జయంతి

**నాగల్‌గిద్ద, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్‌లో శనివారం వాల్మీకి జయంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అవిటి నర్సింలు, ప్రధాన కార్యదర్శి మచ్చేందర్, సభ్యులు సురేష్, విఠల్, మారుతి, గుండన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు

-ఊరెళ్ళ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

-చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి బీంభరత్



చేవెళ్లలోని పార్టీ కార్యాలయంలో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన బీంభరత్ సమక్షంలో ఊరెళ్ల గ్రామానికి చేందిన సునుగంటి కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామస్తులు

**చేవెళ్ల, అక్టోబరు 28, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మెలు జరుగుతుందని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన బీంభరత్ అన్నారు.శనివారం చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామానికి చేందిన సునుగంటి కుమార్ అద్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన బీంభరత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలలన్నారు. కాంగ్రేస్ హయంలోనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాదాన్యత ఉంటుందన్నారు. బిఆర్ఎస్‌తో ప్రజలు విసిగిపోయారని, కుటుంబ పాలనకు చమరగీతం పాడాల్సిన సమయం అసన్నమైందన్నారు.

## ఆరు గ్యారంటి పథకాల అమలు



గాలిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 28,(ప్రభాతవార్త):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలు తప్పని సరిగా అమలు అవుతాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరికి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తప్పని సరిగా అమలు చేస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, సర్పంచ్ యాదయ్య, ఎంపిటిసి రజిత వెంకటయ్య, చంద్రబాబు గౌడ్, అజ్జు, జంగయ్య, మల్లేష్, దామోదర్, బాలయ్య, యాదయ్య, వెంకటేష్, రాములు, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 28,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెలేనయ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్శితులై తమ పార్టీలో చేరుతున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, అక్రమ్, అక్బర్, బాబు, రాములు, అర్జున్‌గౌడ్, వెంకటయ్య, కృష్ణయ్య, చంద్రయ్య, మైబుబ్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రచారంలో పాల్గొన్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి



ప్రజల ఆశీర్వాదం తీసుకుంటున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

**కొత్తూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్, ఎస్‌బిపల్లి, కోడిచెర్ల, కోడిచర్ల తాండ గ్రామాల్లో గడపగడపకు బీజేపీ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.... గత కరోనా సమయం నుండి ప్రజల్లో మమేకమై మీ కష్టసుఖాల్లో తోడుగా ఉన్నాను కాబట్టి మీ యొక్క ఆశీర్వాదమే కొండంత అండ అని అన్నారు. కల్లిబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని మళ్లి మోసం చేసే వారికి ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రజాసేవకుడికే అవకాశం ఇవ్వాలని కోరారు. గత ఎన్నో సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రంలో ఉన్నాను కాబట్టి అవకాశం ఇచ్చి దీవించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మోహన్‌సింగ్, ఆకుల ప్రదీప్, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, కోడిచర్ల సర్పంచ్ వెంకట్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, హరికృష్ణ, భాస్కరచారి, లష్కర్‌నాయక్, బావాండ్ల మాణిక్యం, మంగలి రమేష్, చేగు సుధాకర్, పనులు నర్సింహ్మాయాదవ్, నరేందర్‌రెడ్డి, శివ, నవీన్, నరేష్, మల్లేష్,సత్యం, బాబునాయక్, ఆశోక్, శ్రీధర్‌చారి, శ్రీనివాస్, వంశీచారి, శివ, కృష్ణ, ఎమ్మె జంగయ్య, దాసరి కృష్ణయ్య, సింగిరెడ్డి జైపాల్‌రెడ్డి, అంబటి శ్రీశైలం, మధు, ఎం.రాము, అంబటి పాండు,గణేష్, మల్లారెడ్డి, శంకర్, కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గట్టుఇప్పపల్లి గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**తలకొండపల్లి అక్టోబర్28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,కృష్ణ,కొండల్ రాజు,జంగయ్య, శివ, రాఘవేందర్,శంకర్,యాదయ్య,వెంకటయ్య,శ్రీను,మహేష్,గురువయ్య,రామచంద్రి,నారాయణ,నరసింహ,విజేందర్,అశోక్,పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**కడ్తాల్,అక్టోబరు 28 ప్రభాతవార్త :**

కడ్తాల్ పట్టణ కేంద్రంలో వివిధ యువజన సంఘాలకు, పార్టీలకు చెందిన యువకులు బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు కొప్పుకృష్ణ ఆధ్వర్యంలో శనివారం టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలోకి వచ్చిన యువకులకు కడ్తాల్ మండల జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ సమక్షంలో స్థానిక నాయకులతో కలిసి కండువా కప్పి పార్టీలోకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్టంలో కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి కెసిఆర్ అయితేనే తెలంగాణ రాష్ట్రాన్ని సన్మార్గంలో నడిపించే దమ్మున్న నాయకుడని, కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు జనరంజకంగా ఉన్నాయి. కాబట్టి వివిధ పార్టీలకు చెందిన యువజన సంఘాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరడం జరిగిందని జడ్పీటిసి అన్నారు. చేరిన వారిలో పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు సిద్ధిగారి సత్యం, కాలె లక్ష్మయ్య, కాళ్ల అంజి, రాజేష్, సిద్దిగారి శివ, శ్రీను, తుప్పరి కిరణ్, సిద్దిగారి సిద్దు ఉన్నారు. కార్యక్రమంలో కడ్తాల్, ఆమనగల్లు ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్, మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గంపవెంకటేష్‌గుప్తా, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, ఎంపిటిసి లచ్చిరాంనాయక్, ఏఎంసి డైరెక్టర్ లాయక్ అలీ, వార్డు సభ్యులు హెచ్ఆర్ మహేష్, గ్రామ రైతు కో ఆర్డినేటర్ మంగళ



గులాబీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్

పల్లి నరసింహ, రంగయ్య, మహేష్, సీనియర్ నాయకులు లక్పతి నాయక్, టీక్లాల్‌నాయక్, గ్రామ అధ్యక్షులు క్యామ వెంకటేష్, ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్, రమణ, పాండునాయక్, కంబాలపల్లి అంజి, చందర్, రాజశేఖర్, శ్రీకాంత్, వేణు, శ్రీశైలం, నరేష్, రాఘవ కరుణాకర్, మధు,నిరంజన్, సాయి పాండు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం

-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్



విజయబేరి బస్సుయాత్రకు బయలుదేరుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**షాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. శనివారం చేవెళ్లలో నిర్వహించే విజయభేరి బస్సుయాత్రకు షాబాద్ నుండి టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్‌లతో కలిసి భారీ ర్యాలీతో చేవెళ్లకు బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎవరు నమ్మి నా నమ్మకపోయిన ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయ్యారని, డిసెంబర్‌లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడుతుందని అర్హులందరికి సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సహాయం అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతి మహిళాకు రూ.2500 నగదు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. సోనియాగాంధీ చెప్పిన 6గ్యారంటి పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. గడిచిన 9ఏళ్లలో సీఎం కేసీఆర్‌తో సహా అందరూ తెలంగాణను దోచుకున్నారన్నారు. నిరుపేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ పాటపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవ్‌రామ్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, మండల బీసీసెల్ అధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు రవీందర్, పెంటారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్‌నాయక్, అక్తర్‌పాష, గౌరీశ్వర్, సుభాష్‌రెడ్డి, రవి, బుచ్చయ్య, చెన్నయ్య,చిన్నయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

# మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండ

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లిశంకర్
- మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీటీసీ ఆధ్వర్యంలో భారీగా చేరికలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 28, (ప్రభాతవార్త) :** మైనార్టీ సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, పార్టీ అభివృద్ధికి వారు ఎంతో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ టీపీ పార్టీకి చెందిన సుమారు 300 మంది పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన అందరికి వారు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... మైనార్టీలకు అండగా నిలిచన పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీనే అని, వారికి ఎల్లప్పుడు కాంగ్రెస్ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. వైఎస్సార్ టీపీ పార్టీ నుంచి భారీ స్థాయిలో పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని, ఆయన ఆశయసాధనకోసం పనిచేసే చురుకైనా కార్యకర్తలు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. గ్రామగ్రామాన నేడు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అత్యంత మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ది చెపుతామని అన్నారు. నియోకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, గ్రామీణ స్థాయిలో పార్టీలో బారీ చేరికలు జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో మరింత మంది చేరడం ఖాయమని ఆయన అన్నారు. పార్టీలో అందరు కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, కార్మిక నాయకుడు రఘు, సీనియర్ నాయకుడు డంగు శ్రీను, మైనార్టీ నాయకులు జమృత్‌ఖాన్, ఖాదర్‌గౌరి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, ఖాదీర్, ముబారఖ్, సీతారాంనాయక్, లింగారెడ్డి గూడ ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**షాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

షాబాద్ మండలం లక్ష్మారావుగూడలో బీఆర్ఎస్ నాయకులు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్, టీపీసీసీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అదేవిధంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో షాబాద్ మండలం మద్దూర్ గ్రామానికి చెందిన 4వ వార్డు సభ్యులు పుట్ట రమేష్, లక్ష్మిప్రియా, జీవల రాములునాయక్ చేరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు అనంత్‌రెడ్డి, నరసింహ్మారెడ్డి, బంటు కిష్టయ్య, రామకృష్ణ, బాలరాజ్,తీగపురం ప్రభాకర్‌రెడ్డి, దుస్యంత్‌రెడ్డి, ఆశోక్, పుట్టరాజు, నవీన్, రాయికల్ జంగయ్య, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదోళ్ల కల సాకారం

-ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ యువనేత లక్ష్మణ్ నాయక్



నందిగామ మండలంలోని తండాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌తో ప్రచారంలోని దృశ్యం

**నందిగామ అక్టోబర్ 28,ప్రభాతవార్త :**

మళ్లీ కాంగ్రెస్ పాలన వస్తేనే ఇందిరమ్మ రాజ్యం వచ్చి బడుగు,బలహీన వర్గాలు నిరుపేదల కలలు సాకారం అవుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు.గడపగడపకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారంలో భాగంగా లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ ఇచ్చి ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను అప్యాయంగా పలకరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. సినియర్ యువనేత నేతృత్వంలో సాగుతున్న ప్రచార యాత్రకు అటు తండాల వాసులు,ఇటు గ్రామీణులు బ్రహ్మారథం పడుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆద్వర్యంలో వివిద పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ తీర్ధం పుచ్చుకుంటున్న దృశ్యం

**కీసర,అక్టోబరు28,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం గోదుమకుంట ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యంలో 100 మంది బిఆర్ఎస్,బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాబోయేది ఇందిరమ్మ పాలన అని అందుకే కాంగ్రెస్ పార్టీలోకి వివిద పార్టీల నుండి వస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గోదుమకుంట గ్రామ శాఖ అధ్యక్షులు చీర కుమార్ పాల్గొన్నారు.

## నేడు ఎన్నికల ప్రచారాలు...

**షాద్‌నగర్, అక్టోంబర్ 28, (ప్రభాతవార్త) :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని అధికార, ప్రతిపక్షా పార్టీల నాయకులు ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలు ప్రచారాలతో హోరెత్తిపోతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాయకులు, ఆయా పార్టీల అభిమానులు అనుక్షణం ప్రజలను కలుస్తు తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని కోరుతున్నారు. అందులో భాగంగా నేడు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తమ ప్రచారాలను ఇలా నిర్వహిస్తున్నాయి.

**బీఆర్ఎస్ పార్టీ**

అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఉదయం 9 గంటలకు ఎలికట్ట గ్రామంలో తమ ప్రచారాన్ని ప్రారంభించి పీర్లగూడ, దొంతికుంట తండా, కందివనం, ఎల్లంపల్లి, మొగిలిగిద్ద, రంగంపల్లి, రాసమలగూడ, నాగులపల్లి వరకు కొనసాగించనున్నాట్లు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో మీడియాకు తెలియజేశారు.

**బీజేపీ పార్టీ..**

బీజేపీ పార్టీ తరుపున ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య తన ప్రచారాన్ని కొందుర్గు మండలంలోని లాలాపేట్ గ్రామం నుంచి ప్రారంభించి ఉమ్మెంత్యాల్, కొందుర్గు, గంగన్నగూడెం, చెరుకుపల్లి, విశ్వనాథ్‌పూర్, తంగేడ్‌పల్లి, తిరుమన్ దేవునిపల్లి, చెక్కలోనిగూడెం గ్రామాల మీదుగా కొనసాగించనున్నారు. ఇదేవిధంగా ఆయా పార్టీల నాయకులు ప్రతినిత్యం ప్రచారాన్ని ఎక్కడ నిర్వహించేది ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు తెలియజేస్తు తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## పరిశుభ్రతతోనే ప్రగతి సాధ్యం

-స్వచ్ఛతలో చెత్త ట్రాక్టర్‌ను నడిపిన సర్పంచ్



నందిగామలో చెత్తట్రాక్టర్‌ను తోలుతున్న సర్పంచ్

**నందిగామ అక్టోబర్ 28,ప్రభాతవార్త :**

ఇంటి అందం వాకిలి చెబుతుందంటారు.ఇంట గెలిచి రచ్చ గెలవాలనే సామెతను నిజం చేస్తు నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి గ్రామాభివృద్ధిపైనే దృష్టి సారించారు.నందిగామ మండల కేంద్రంలో నిర్మించిన బటర్ ఫ్లై రహదారి క్యూరింగ్ కోసం మట్టీ కట్టలు కట్టారు.శనివారం యుద్ధప్రాదిపదికన రహదారిని గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది చీపుర్లు పట్టి శుభ్రం చేశారు. ఒకవైపు కాలనీలోని తడి ,పొడి చెత్తను ట్రాక్టర్ ద్వారా తోలగిస్తూనే, రహదారిపై ఉన్న మట్టిని తోలగించారు.పారిశుధ్య సిబ్బంది ,రహదారిని శుభ్రం చేస్తున్న క్రమంలో సర్పంచ్ స్వయంగా ట్రాక్టర్‌ను నడిపి అక్కడున్న వారందరిని ఆశ్చర్యానికి గురి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదరిసశ మల్లీఖార్జున రెడ్డి,వార్డు సభ్యుడు ఈశ్వర్,నాయకులు జాంగారి రాములు,ఎర్రగారి రమేష్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి అక్టోబర్28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో పంజుగుల రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ రాములు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదే విధంగా మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వేంకటేష్ కూడా తన ఉప్పల ట్రస్ట్ నుండి 3వేల రూపాయలను అందించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్,వార్డు సభ్యులు యాదయ్య,పెంటయ్య గౌడ్, సుల్తాన్ ,రాజు,సాయి,సుధాకర్, సాయికిరణ్, మధు, లాల్,చెన్నయ్య, సతీష్, వెంకటయ్య,రవి,తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి కోచింగ్‌కు ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి అక్టోబర్28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండా గ్రామానికి చెందిన పల్యావత్ సిద్ధు ఐఎఎస్ కోచింగ్ కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను కాలువగా ఆయన తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి 20వేల రూపాయలను ఆర్థిక సహాయంగా కొర్ర తావుర్య నాయక్ చేతుల మీదుగా సిద్ధుకు అందజేశారు.ఈ సందర్భంగా సిద్ధు కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాతకోట తండా గ్రామ సర్పంచ్ అలివేలు జిర్య నాయక్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోపి నాయక్,యూత్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్,గోపాల్ నాయక్,రమేష్ నాయక్,ఉంల నాయక్,వచ్చ నాయక్,తండా యూత్ సభ్యుల పాల్గొన్నారు.

## పేదల భూములను అమ్మొద్దు



**తలకొండపల్లి అక్టోబర్28,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో ఉన్న అవేర్ హాస్పిటల్‌కు గతలంలో పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని చెబితే అక్కడ ఉన్న పేద రైతులు ఆస్పత్రికి 6 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారు.ఇట్టి భూమిని అవేర్ సంస్థ అమూకునేందుకు ప్రయత్నిస్తుంది.దింతో శనివారం పేదల భూములను అమ్మడానికి వీలు లేదని రైతులు ,ప్రజలు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ధర్నాలో పాల్గొనకపోవడంతో ప్రమేయం ఆయన ఏమైనా ఉన్నద అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పడకల్ సర్పంచ్ రమేష్,దేవునిపడకల్ ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి,అవేర్ సంస్థ సభ్యుడు హర్యా నాయక్,పడకల్ రైతు సంఘం అధ్యక్షుడు అంజయ్య గౌడ్,వార్డు మెంబర్ వెంకటేష్,నర్సింహ్, సత్యం,మల్లేష్, రాజు, మహేష్,స్వామి గౌడ్,పడకల్ రాములు,యాదయ్య గౌడ్,కృష్ణ గౌడ్, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

**కొత్తూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

శుక్రవారం సూర్యపేటలో జరిగిన బీజేపీ బహిరంగ సభలో బహిరంగ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన సందర్భంగా శనివారం కొత్తూర్ మున్సిపాలిటీలో బీజేపీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నరేంద్రమోడీ నేతృత్వంలో అనేక అభివృద్ధి పథకాలతో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని, ప్రమాదంలో ఉన్న దేశాలు మన భారతదేశంపు వైపు చూసేటట్టు చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడీకి దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా బీజేవైఎం కార్యదర్శి రణదీర్, చేగు సుధాకర్, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్, కోడిచర్ల సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు జగన్, శ్రీశైలం, మల్లేష్, బోయ ఆశోక్, అనిల్ నాగాని, ప్రవీణ్‌కుమార్, నవీన్‌కుమార్, సందీప్ సింగ్, బీర్జేష్, శ్రీశైలం, ప్రమోద్‌కుమార్, నరేందర్‌రెడ్డి, చింటూ అభిలాష్, అరవింద్ తదితరులు ఉన్నారు.

## యాచారం మాజీ సర్పంచ్ తెరెటి యాదయ్య మృతి

**యాచారం,అక్టోబర్28,ప్రభాతవార్త :**

యాచారం గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ తెరెటి యాదయ్య శనివారం సాయంత్రం తుది స్వాస విడిచారు. అయన మృతిపట్ల వివిధ పార్టిల నాయకులు కార్యకర్తలు దిగ్భ్రాంతికి గురైనారు.యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టి కంచుకోట అని మాజి సర్పంచ్ యాదయ్య పార్టి కోసం అహర్నిశలు కృషిచేశారని పలువురు పెర్కోన్నారు.అయన మృతితో యాచారం గ్రామంలో విషాదచాయలు నేలకోనాయి.సర్పంచ్‌గా యాచారం గ్రామాన్ని అభివృద్ధి పందంలో నడిపారని వారి సేవలు మరవలేనివాని పలువురు కోనియాడారు. యాదయ్య సర్పంచ్‌గా రెండుసార్లు ఎంపిటిసిగా ఒక్కసారి బాద్యతలు చెపట్టారు.

## నాన్న కొరకు కూతురు ఎన్నికల ప్రచారం



యాచారం గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అన్యాన్య

**బంట్వారం, అక్టోబరు 28, ప్రభాతవార్త;** గత పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మోసాలతోనే గడిపిందని అలాంటి ప్రభుత్వాన్ని ఈసారి గద్దెదించాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అన్యాన్య పిలుపునిచ్చారు. శనివారం నాడు బంట్వారం మండల కేంద్రంతో పాటు యాచారం గ్రామాల్లో ఆమె పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ వచ్చిన నాటి నుండి ప్రజలను ఆశలు పెడుతూ ప్రజలను మోసం చేస్తూ గడిపారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ పేదలను కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చిందన్నారు. మండలంలో ఎక్కడ కూడా అభివృద్ధి కానరావడం లేదని దుయబెట్టారు. పదేళ్లలో చదువుకున్న యువత అంతా నిరుద్యోగులుగా మారారని వారికి ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారన్నారు. ఉద్యోగాలు ఇవ్వక గ్రామాల్లో బెల్ట్ షాపులు పెట్టి తాగుబోతులుగా మారేలా చేసిందని ప్రభుత్వంపై విమర్శలు లేవనెత్తారు. ఈ ప్రభుత్వానికి యువతకు విద్య అందువకుండా ఉద్యోగాలు ఇవ్వకున్నా మందు మాత్రం అందుబాటులో పెట్టి వారిని తాగుబోతులుగా మార్చిందన్నారు. తిరిగి మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలి అన్న కాంగ్రెస్ చేతి గుర్తు కు ఓటు వేసి ప్రసాద్‌కుమార్ ు గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం నాయకులు శివకుమార్, నర్సింలు, పంది వెంకటయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి :అర్చనారెడ్డి



పూడూరు మండలం చెన్‌గోముల్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సోదరి అర్చనారెడ్డి, అజారుద్దీన్ తదితరులు

**పూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డిని తిరిగి భారీ మెజార్టీతో గెలిపించాలని అతని సోదరి అర్చనారెడ్డి అభ్యర్థించారు. శనివారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఎమ్మెల్యేగా పనిచేసిన తన సోదరుడి పనితీరు బాగుండడంవల్లనే మళ్లీ బిఆర్ఎస్‌పార్టీ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిషలు కృషిచేసిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి ఓట్లువేసి గెలిపించుకొని మిగిలిఉన్న అభివృద్ధి పనులను కూడా పూర్తిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్దీన్. సర్పంచ్ మల్లిక, నాయకులు రయీస్ ఖాన్, ధనుంజయ, గౌస్, మాసగోనొల్ల పెంటయ్య, పలువురు యువజన, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో యువత,మహిళలకు పెద్దపీట

-వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని



**బషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వికారాబాద్ జడ్పీటీసీ, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తల్లి ప్రమోదిని రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గారి నివాసంలో తాండూరు నియోజకవర్గ మహిళా లీడర్లతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా లీడర్లతో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కేసీఆర్ కిట్, మాతాశిశు హాస్పిటల్స్, బాలికల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, విదేశాల్లో చదువుకునే విద్యార్థుల ఉన్నత చదుకు కోసం రూ.20 లక్షలు, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, వితంతు పెన్షన్స్, వృద్ధాప్య పెన్షన్స్, గృహలక్ష్మీ లాంటి పథకాలతో సీఎం మహిళలకు అండగా నిలిచారన్నారు. తాండూరులో రోహిత్ రెడ్డి మహిళా సంక్షేమం కోసం రోహితన్న మహిళా చేయూత అనే కార్యక్రమంలో కుట్టు మిషన్, చేనేత మగ్గం వర్క్, బ్యుటీషియన్ కోర్స్, డ్రైవింగ్ స్కూల్ లాంటి కోర్సులను ఉచితంగా అందించారని పేర్కొన్నారు. ఈ శిక్షణల ద్వారా మహిళలు స్వయం కృషితో తమ కాళ్ళమీద తాము నిలబడుతూ వారి కుటుంబాలకు ఎంతోకొంత సాయంగా నిలబబుతున్నారని తెలిపారు. తాండూరు అభివృద్ధికై అహర్నిషలు కష్టపడుతున్న బిడ్డ రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే ఇంతకు మించిన అభివృద్ధిని చేసి చూపిస్తారని తెలిపారు.

## ఎన్నికల వ్యూహాలపై బిజెపి నాయకుల సమావేశం

**షాద్‌నగర్, అక్టోంబర్ 28, (ప్రభాతవార్త) :** రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి ఎవరైనా పార్టీ గెలుపే లక్ష్యంగా ఎలాంటి వ్యూహాలు అవలంబించాలో అనే అంశంపై శనివారం షాద్‌నగర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ టంగుటూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యనాయకులు సమావేశమై పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... నియోజకవర్గంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా అందరు కలిసికట్టుగా పనిచేయడానికి పక్క ప్రణాళికలు రూపొందించుకుంటుమన్నారు. అదేవిధంగా ప్రధాని నరేంద్రమోడీ పథకాలను ఇప్పటికే ఇంటింటి తీసుకెళ్లడం జరిగిందని, అదే విధంగా ప్రచారాలు ముమ్మరం చేసి ప్రజలను చైతన్యపరచాలనే నిర్ణయం తీసుకున్నామన్నారు. అందులో భాగంగానే నేడు కొందుర్గు మండలం ఉమ్మెంత్యాల గ్రామం నుంచి ప్రచారాలు ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీనివర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, దేపల్లి ఆశోక్‌గౌడ్, భూపాలచారి, వెంకటేష్‌గుప్త, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన బీజేపీ నాయకులు.

# మంత్రి మల్లారెడ్డి జోకర్..

## -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

**కీసర, అక్టోబరు28, ప్రభాతవార్త:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఒక జోకర్... బ్రోకర్ అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని చీర్యాల గ్రామంలో జయమోహన్ గార్డెన్స్‌లో ఉమ్మడి కీసర మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాదారుడని యాద్గారపల్లి గ్రామంలో 100 ఎకరాలు, రాంపల్లిలో 70 ఎకరాలు, అంకిరెడ్డిపల్లిలో 32 ఎకరాలు కబ్జా చేసారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మల్లారెడ్డి భూ కబ్జాలను బయట పెడగామన్నారు. మంత్రి మల్లారెడ్డి మనిషి రూపంలో ఉన్న శక్తిలాగా ఎవరిని పడితే వారిని ఎక్కడ పడితే అక్కడ ఎవరిని ఎప్పుడు తిడతాడో తెలియని పరిస్థితి బిఆర్ఎస్ కార్యకర్తల్లో ఉందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో విద్యార్థులు చదువు కోవడానికి ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఎందుకు కట్టించలేదని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో 2 లక్షలు ఉన్న దగ్గర మెడికల్ కాలేజీలు కట్టారని మేడ్చల్ నియోజకవర్గంలో 6 లక్షల ఓటర్లు ఉండగా ఒక్క మెడికల్ కాలేజీ ఎందుకు కట్టలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన కీసరగుట్టను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. మంత్రిగా ఉండి కూడా నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు, అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నాయని రెడిమిక్స్ వాళ్లను బెదిరించి నాణ్యత లేని సీసీ రోడ్లను వేసారన్నారు. మండలంలో ఉన్న 10 మంది సర్పంచ్‌లకు మంత్రి మల్లారెడ్డి వారికి సుఖం లేకుండా చేశారన్నారు. డబ్బులు ఇవ్వకుంటే సస్పెండ్ చేపిస్తానని వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేశాడన్నారు. నాగారం మున్సిపాలిటీ చైర్మన్ పదివికి 5 కోట్లు, దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్మన్ పదవికి 5 కోట్ల చొప్పున వసూలు చేశాడన్నారు. కౌన్సిలర్ల దగ్గర 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు వసూలు చేశాడన్నారు. నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి అవినీతిని అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. కార్యకర్తలు ఎవరైనా పని మీద పోతే ఫోటోలు దిగడం తప్ప వారి సమస్యను పట్టించుకోకుండా ప్రవర్తిస్తాడన్నారు. నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి రావణాసరుడిగా తయారయ్యారన్నారు. ఇంటింటికి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను భరించలేక కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాక మంత్రి మల్లారెడ్డి తన అనుచరులను పంపించి తను గెలవడానికి కృషి చేయాలని ఎన్ని కోట్లు అయినా ఇస్తానని అన్నారన్నారు. కానీ నేను దానికి ఒప్పుకోలేదన్నారు. మాల్లారెడ్డికి కనీసం నైతిక విలువలు కూడా తెలువవు అన్నారు. చీర్యాల గ్రామంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డబుల్ బెడ్ రూం ఇండ్లు కడితే నేనే కట్టించానని చెప్పుకు తిరుగుతాడని, అతనికి సిగ్గు శరం ఏమి లేవన్నారు. మంత్రి కలెక్టరేట్‌కు వస్తే కలెక్టర్ ఉండడు ఇది మల్లారెడ్డి పరిపాలన అన్నారు. రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డిని నియోజకవర్గం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు 30 రోజుల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. మల్లారెడ్డి తన దగ్గర డబ్బు ఉన్నది ఎలాగైనా గెలిస్తాననే ధీమాగా ఉన్నాడని ప్రజలే తనకు తగిన గుణపాఠం చెపుతారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు రావడం ఖాయమన్నా రు. మల్కాజిగిరి సీటును తన అల్లుడికి ఇప్పించుకోవడానికి సీఎం కేసీఆర్‌కి 500 కోట్ల రూపాయలు ముట్టజెప్పారన్నారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్, నాగారం పట్టణ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, దమ్మాయిగూడ పట్టణ అధ్యక్షులు రామారావు, కౌన్సిలర్ గోగుల సరిత వెంకటేష్, సర్పంచ్ సుంకరి కవిత జైహింద్‌రెడ్డి, ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, కీసరవార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తాం



టిడిపి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇంఛార్జి సుంకరి వెంకటేష్

**కీసర, అక్టోబరు28, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగుర వేయడం ఖాయమని మేడ్చల్ నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంఛార్జి సుంకరి వెంకటేష్ అన్నారు. శనివారం బోగారం గ్రామంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పార్టీ అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. పోటీ చేయడానికి అభ్యర్థుల నుండి బయోడెటా తీసుకుంటున్నామని అన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రం తెలంగాణ రాష్ట్రంలోనే ధనిక కుటుంబంలా మారిపోయిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు దూరంగా ఉండాలని నాయకులు అభిప్రాయపడుతున్నారని తెలిపారు. నియోజకవర్గం నుండి బరిలోకి దిగడానికి చాలా మంది అభ్యర్థులు పోటి పడుతున్నారని వారిలో ఎంపిక చేసి అభ్యర్థిని ప్రకటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిపి అధ్యక్షులు హరిక్రిష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుతాడి రవీందర్, ఘట్‌కేసర్ మండల పార్టీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండ జంగారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు క్రిష్ణారావు, శామీర్‌పేట్ మండల అధ్యక్షులు రవి కిరణ్‌రెడ్డి, పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి యాదిరెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, బోడుప్పల్ అధ్యక్షులు సన్నీ, నాయకులు రమణరావు, ఉమా శంకర్ గౌడ్, మినేయ దేవాయారి, మహేష్, సురేందర్‌రెడ్డి, భాస్కర్, రమేష్, కోటేశ్వర రావు, నాగరాజు, సురేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో ఉండే నన్ను గెలిపించండి : ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



కరీంపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**కోట్‌పల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త :** ప్రజలతో ఉండే నన్ను గెలిపించాలని వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కంకణాలపల్లి, కరీంపూర్, నాగసాన్‌పల్లి, నాగసాన్‌పల్లితాండ, మోత్కుపల్లి, బార్వాద్‌తండా, మద్దుల్‌తండాలో అయన ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రజలను ఇబ్బంది పెట్టె వారిని కాకుండా ప్రజలతో ఉండే నన్ను మీ అముల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రాబోతుందన్నారు. గత ప్రభుత్వం పనితీరును చూశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఒక బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంటగ్యాస్ రూ.400, లకే ఇవ్వడం జరుగుతుందన్నారు. వంటగ్యాస్ ధర రూ,1,వేయిపైగా కేంద్రం ప్రభుత్వం పెంచిందన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, పేదల పెళ్ళిల కోసం కళ్యాణాలక్ష్మి, షాదిముబారక్, వృద్ధులకు ,వికలాంగులకు పింఛన్లు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మరోసారి అభివృద్ధి చేసుకుందమన్నారు. వికారాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, వైస్ ఎంపీపీ ఉమాదేవి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్‌గౌడ్, మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫయజోద్దీన్, నాయకులు, నాగసాన్‌పల్లి సర్పంచు పద్మనాగర్జునరెడ్డి, జిన్నారం ఎంపీటీసీ బందయ్య, నాయకులు అశోక్, నర్సిములు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై సీపీఐ చర్చ



కొడంగల్‌లో సీపీఐ పార్టీ సమావేశంలో పాల్గొన్న సీనియర్ నాయకులు

**కొడంగల్, అక్టోబర్ 28ప్రభాతవార్త** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై సీపీఐ పార్టీ నాయకులు చర్చించారు. శనివారం స్దానిక పార్టీ కార్యాలయంలో సీపీఐ పార్టీ నాయకులు ఎండీ. ముస్తాఫా అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్, కొడంగల్ మండల కార్యదర్శి శ్యాంసుందర్‌లు హాజరైయ్యారు. సమావేశంలో ప్రస్తుత తెలంగాణా సాధారణ ఎన్నికల్లో సీపీఐ పార్టీ అనుసరించాల్సి న విశి విధానాలపై చర్చించారు. సమావేశంలో కొడిడ్ గ్రామశాఖ కార్యదర్శి, గ్రామ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మూకుమ్మడిగా రాజీనామాలు

### కాంగ్రెస్ పార్టీలో చేరిన పెంజర్ల గ్రామస్థులు



సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**కొత్తూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ వసుందరమ్మ, ఎంపీటీసీ అంజమ్మ, వార్డు సభ్యులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువనాయకులు మూకుమ్మడిగా బీఆర్ఎస్‌కు రాజీనామా. షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కొత్తూర్ ఉమ్మడి మండలం మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి సమక్షంలో పెంజర్ల కాంగ్రెష్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డితో పాటు ముఖ్య నాయకులు సుమారు 500మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని వీర్లపల్లి శంకర్, ప్రతాప్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన వీర్లపల్లి శంకర్‌కు యువకులు, మహిళలు సాంప్రదాయ నృత్యాలు, బాణసంచ, డప్పు వాయిద్యాలతో పెద్ద ఎత్తున్న ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు పద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ....అభివృద్ధికి అంజయ్యయాదవ్ చేసిందేమి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, స్థానిక ఎమ్మెల్యే అహంకార ప్రజావ్యతిరేక పాలనను నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అర్హులందరికి సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి 5లక్షల సహాయం అందిస్తామన్నారు. వీటితో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, పెంజర్ల అభివృద్దికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ సాయిలు, ఎస్‌బిపల్లి సర్పంచ్ ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్, బీంరెడ్డి, శ్రీను, ఎర్రల జగన్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కొత్తూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ సర్పంచ్ జందగూడెం సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో మాంథోని బాయి మైసమ్మ ఆలయంలో దేవేందర్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచి ్చన ఆరు గ్యారంటిల హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి జోరుగా ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటిలతో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన షాద్‌నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను కొత్తూర్‌లో భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించి అసెంబ్లీని పంపాలని ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, గోవింద్‌నాయక్, తేజేశ్వర్, నరసింహముదిరాజ్, రాజు, మంగలి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వంద మంది బీఆర్ఎస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



అన్నోజిగూడ ఎస్‌బీఆర్ గార్డెన్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ ఎస్‌బీఆర్ గార్డెన్‌లో శనివారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఘట్‌కేసర్‌కు చెందిన మాజీ వార్డు సభ్యుడు మీసాల సుధాకర్‌తో పాటు వంద మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఘట్‌కేసర్, పోచారం మున్సిపాల్టీ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగిన సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాల్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌కు ఇటీవల రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన ముఖ్యుల్లో మీసాల సుధాకర్‌తో పాటు తన్నీరు హరిశ్‌రావు తదితరులు దాదాపు వంద మందికి పైగా కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్వినియోగ నిధులను పంచాయతీ ఖాతాలో జమ చేయాలి

### -గౌడవెల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్‌కు కలెక్టర్ నోటీసులు

**మేడ్చల్, అక్టోబర్ 28. ప్రభాతవార్త ః** దుర్వినియోగానికి పాల్పడిన పంచాయతీ నిధులను వారం రోజుల్లో గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయాలని మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్‌కు ఈ నెల 25న జిల్లా కలెక్టర్ గౌతం నోటీసు జారీ చేశారు. గౌడవెల్లి సర్పంచ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆ గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలో విచారణ చేపట్టిన అధికారులు రికవరీ ఖర్చు రూ. 4,19,725లతో పాటు రూ.36,28,615ల అభ్యంతరకర వ్యయము ఖర్చు చేశారని గతంలో తేల్చారు. ఈ విషయమై వెంటనే సంజాయతీ ఇవ్వాలని సర్పంచ్‌కు గత జులై మాసంలో కలెక్టర్ నోటీస్ జారీ చేయడంతో గడుడు కావాలని ఆనాడు సర్పంచ్ ఆర్జీ పెట్టుకున్నాడు. అందుకు అధికారులు ఇచ్చిన నెల రోజులు గడువు ముగియడంతో రూ.4, 19,725ల దుర్వినియోగ నిధులను వారం రోజుల్లో పంచాయతీ ఖాతాలో జమ చేయాలని సర్పంచ్‌కు ఈ నెల 25న కలెక్టర్ జారీ చేసిన నోటీసులో ఆదేశించారు. జమ చేయని ఎడల పంచాయతీ రాజ్ చట్టం 2018, సెక్షన్ 273 ప్రకారం తదుపరి చర్యలు తీసుకొనబడుతాయని నోటీసులో పేర్కొన్నారు.

**పంచాయత రాజ్ చట్టం కొందరికి చుట్టమా..**

పంచాయతీ రాజ్ చట్టం అందరికి సమానమా లేక కొందరికి చుట్టమా అని గౌడవెల్లి గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డి ఆరోపించాడు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచ్ సురేందర్‌పై అధికారులు చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న ఆలస్యానికి గల ఆంతర్యమేమిటోనని ఆయన అన్నాడు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని మండలంలోని సోమారం గ్రామ సర్పంచ్‌ను సస్పెంచ్ చేసిన అధికారులు గౌడవెల్లి గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు దృవీకరణ జరిగినా ఈ గ్రామ సర్పంచ్‌ను ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించాడు. కలెక్టర్ దృష్టిలో పంచాయతీ రాజ్ చట్టం 2018 అందరికి సమానమేనా లేక కొందరికి చుట్టమా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.

పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన సర్పంచ్‌ను పదవి నుండి తొలగించకుండా పంచాయతీ రాజ్ చట్టాన్ని కలెక్టర్ దుర్విని యోగం చేస్తున్నారని ఆయన ఆరోపించాడు.

## మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : సర్పంచ్ కవితశేఖర్‌గౌడ్

**యాచారం, అక్టోబర్28, ప్రభాతవార్త :** ప్రజలందరు మార్పును అకాక్షిస్తున్నారని ఇబ్రహింపట్నం నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టి అభ్యర్థి మల్‌రెడ్డిరంగారెడ్డి గెలుపు ఖాయమని మాల్ సర్పంచ్ పడకంటి కవితశేఖర్‌గౌడ్ దీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిదిలోని మాల్ కేంద్రంలో సర్పంచ్ పడకంటి కవితశేఖర్‌గౌడ్, వైస్‌ఎంపిపి కోడవకంటి శ్రీనివాస్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు అమృతాసాగర్, లిక్కి రాజిరెడ్డి, అరవిద్ నాయక్ అధ్యర్యంలో పెద్దఎత్తున ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కా ంగ్రెస్ పార్టినేనని కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి గేలుపు కాంక్షిస్తు మండల పరిదిలోని వివిధ గ్రామాల నుండి ఇతర పార్టిల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌లో వచ్చిచేరుతన్నారని భవిషత్‌లో ఎంతో మంది వచ్చి చేరుతారని జోష్యం చేప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి గాలి విస్తుందని తెలంగాణ రాష్ట్రంలో మార్పు కోరుకునేవారి సంఖ్య పెరిగిపోతుందని గుర్తు చేశారు. ఎవ్వరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఇబ్రహింపట్నం టీకేట్టు రంగారెడ్డికే దక్కిందని అయనను కలవడానికి తడోపతండాలుగా వస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.



మాల్ ర్యాలి కార్యక్రమంలో సర్పంచ్ కవితశేఖర్‌గౌడ్, వైస్ ఎంపిపి, నాయకులు కార్యకర్తలు

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం

**మేడ్చల్, అక్టోబర్ 28. ప్రభాతవార్త ః** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలని ట్రాఫిక్ ఏసిపి వెంకట్‌రెడ్డి సూచించారు. మేడ్చల్‌లోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ట్రాఫిక్ నిబందనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వయించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసన్ కలిగి ఉండాలని, పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించరాదని, రోడ్డుపై ట్రాఫిక్ జాం ఏర్పడకుండా నిబందనల ప్రకారం ఆటోలు నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, ఆటో డ్రైవర్లు విజయ్‌రావు, వెంకటేష్ యాదవ్, మహేష్ ముదిరాజ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్‌లోకి వైవి గౌడ్

**మాడ్గుల, అక్టోబర్28, ప్రభాతవార్త:-** మాడ్గుల మండల మాజీ అధ్యక్షులు, కల్వకుర్తి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, తెలంగాణ పంచాయితీ చాంబర్ కార్యదర్శి సుద్దపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లగౌడ్ ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఆర్కపల్లి, ఇర్విన్ తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.